క్లుప్తంగా

ముత్యాలమ్మకు పూజలు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ముత్యాలమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మ కుమారి దంపతుల పర్యవేక్షణలో అర్చకులు అమ్మవారికి, అనంతేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు, ఏకవార రుద్రాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో దువ్వ రామకృష్ణ దంపతులు, చోడవరం జ్యోతి దంపతులు, నాగరాజు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

పోలవరం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని పోలవరం మండలంలోని గూటాల, కొత్త పట్టిసీమ, పోలవరం గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, కొత్తపట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బుగ్గా మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. గూటాల సొసైటీ అధ్యక్షులు సుంకర అంజిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు జల్లేపల్లి శివరామకృష్ణ, ఒబిలిశెట్టి ప్రసాద్, మైగాపుల దుర్గాప్రసాద్, వలవల బాలాజీ, సంకు రాము, గంటా రాంబాబు, పాలకుర్తి వెంకటరత్నం, పోలవరం సర్పంచ్ పాడుం పుష్ప, షేక్ ఫాతిమున్నీసా, కోరసిక శ్రీను పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ప్రజా సంక్షేమం

కామవరపుకోట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ పండు జగదీష్, తడికలపూడి సచివాలయాల కన్వీనర్ వెర్రి శ్రీను అన్నారు. మండలంలో శుక్రవారం తడికలపూడి, కొండగూడెంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గృహసారథులు, వలంటీర్లతో కలిసి ప్రసార కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ పండు ప్రసన్న, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

కొయ్యలగూడెం: ఖురాన్ గ్రంథం కేవలం ఒక వర్గానికి చెందినది కాదు అని సర్వ మానవాళి జీవన విధానం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పెద్ద మసీదులో నిర్వహించిన హిందూ, ముస్లిం సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూకల రాము, ముస్లిం యూత్ నేత పఠాన్ రియాజ్ ఖాన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని సహచర ముస్లిం, హిందూ సోదరులతో కలిసి ఇఫ్తార్ ఆరగించారు. అనంతరం ప్రత్యేక నమాజు చేసి దువా ఆచరించారు. ఈ సందర్భంగా తెలుగులో లెక్కించబడిన ఖురాన్‌ను ఎమ్మెల్యేకి ముస్లిం పెద్దలు యూత్ సభ్యులు బహూకరించారు. పఠాన్ భాషా సాహెబ్, సయ్యద్ రంజాన్, జహంగీర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్కే బాజీ పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారుడికీ అభివృద్ధిని వివరించండి

ద్వారకాతిరుమల: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు పిలుపునిచ్చారు. స్థానిక కాపు కల్యాణ మండపంలో మండలంలోని గృహసారథులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. అందులో రాజబాబుతో పాటు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గృహ సారథులకు జగనన్నే మా భవిష్యత్తు కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్, సచివాలయాల మండల కన్వీనర్ భోగరాజు చిన్నచిన్ని, సొసైటీ ఛైర్‌పర్సన్‌లు గోపా నాగేశ్వరరావు, బాబురెడ్డి, మద్దిపాటి చిన్న సోమేశ్వరరావు, ఎంపీటీసీలు అల్లాడ హరేరామకృష్ణ, మానుకొండ కన్నయ్య, శ్రీవారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు మానుకొండ సుబ్బారావు, మట్టా వెంకట్రావు, లక్కాబత్తుల సిద్ధిరాజు, దిర్శిపాం అన్నవరం, దాకారపు అగ్గియ్య, మటపర్తి పుల్లయ్య, పెద్దిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, పసుపులేటి ఏసుబాబు, ఆచంట బన్ను, ముల్లంగి నీలకంఠరెడ్డి, కంకిపాటి సుబ్బారావు, కంకిపాటి రమేష్, వసంతాటి వెంకటలక్ష్మి తదితరులున్నారు.

కుమారుడి మృతిపై తండ్రి ఫిర్యాదు

జంగారెడ్డిగూడెం: కుమారుడి మృతిపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకా రం గతేడాది నవంబర్ 19న రెడ్డిగణపవరానికి చెందిన గద్దే నాగచంద్రరావు కుమారుడు గద్దే సాయికిరణ్ మోటార్‌సైకిల్‌పై వెళుతూ కింద పడిపోయాడన్నారు. ఈ ప్రమాదంలో సాయికిరణ్ తలకు తీవ్ర గాయం కావడంతో జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి, అక్కడి నుంచి విజయవాడ తీసుకువెళ్లారన్నారు. విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఫిబ్రవరి 10న మృతి చెందాడన్నారు. శుక్రవారం తండ్రి నాగచంద్రరావు ఫిర్యాదు అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు.

సీఎం జగన్‌పైనే అన్ని వర్గాల నమ్మకం

- ప్రభుత్వం చేసిన మంచిని చెబుతూ విస్తృత ప్రచారం
- ఇంటింటికీ వెళుతున్న గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు
- అందరి నోటా ఒకే మాట 'మా నమ్మకం నువ్వే జగన్'



చింతలపూడిలో ఇంటి ముందు స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



కొయ్యలగూడెంలో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



జంగారెడ్డిగూడెం 25వ వార్డులో ప్రజలతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



జగనన్నే మా భవిష్యత్తులో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు

లింగపాలెం: రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పైనే అన్నివర్గాలు నమ్మకంతో ఉన్నాయని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శుక్రవారం లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో మానమ్మకం నువ్వే జగన్ ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. ధర్మాజీగూడెం మోడల్ కాలనీలో ఎమ్మెల్యే ఎలీజా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం పనితీరు వైసీపీ ప్రభుత్వ పనితీరులను ఆయన ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో గృహసారథులు, గ్రామ వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి వద్ద కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు స్టిక్కర్ అంటించి, ప్రజామద్దతు పుస్తకం అందజేయాలని ఆయన తెలిపారు. లబ్ధిదారుల మొబైల్ ఫోన్‌పై స్టిక్కర్లు అంటించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలను మోసంచేసి మరలా దోచుకు తినేందుకు చంద్రబాబునాయుడు అతని అనుచరులు విష్రప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల కుట్రను తిప్పి కొట్టేందుకు తమ పార్టీ చేపట్టిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వారికి చెంపపెట్టు అన్నారు. సీఎం జగన్‌మోహనరెడ్డి అద్భుతమైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర ప్రజలే అంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడికి ఎమ్మెల్యేలను కొనటం, ప్రజలను మోసం చేయటం వెన్నతోపెట్టిన విద్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు జానికీ రెడ్డి, జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయిబాలపద్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ సీపీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ ఇన్‌చార్జి అన్నపనేని శాంతరావు, మండల వైస్ ఎంపీపీ మట్టా సురేష్, సర్పంచ్‌లు కొత్తూరి మౌనిక, తాడేపల్లి శాంతరావు, కె రమేష్, డి రవీంద్ర, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, గ్రామ వైసీపీ అధ్యక్షుడు మేకల రాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుప్పాల రామకృష్ణ, ముత్యాల రాధకృష్ణ, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు రావి కొండయ్య, నూతుల పాటి శ్రీను, సొంగా సందీప్, మండలపు నరశింహరావు, బి ప్రభాకరెడ్డి, కొత్తూరి రమేష్, కర్లపూడి ఆనంద్, కఠికినేని రఘు, జి సత్యన్నారాయణ, చీదరాల ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటింటికీ పర్యటన

చింతలపూడి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. చింతలపూడి నగర పంచాయతీ సచివాలయాల పరిధిలోని కొప్పులవారివీధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఎలీజా లంఛనంగా ప్రారంభించారు. తొలుత పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లను అంటించారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, ఎంపీపీ డా రాంబాబు నాయక్, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, నగర పంచాయతీ సచివాలయాల కన్వీనర్ ఎస్ దుర్గారావు, పట్టణ వైసీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు ఎ సుబ్బారావు, చుండూరి నాగేశ్వరరావు,అలవాల బాబు, సర్పంచ్‌లు కె యువరాజు, యడ్ల మోహన్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం ఇమ్మానియేలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ కాంతారావు, వై కుమారి, ఎస్ రమేష్‌రెడ్డి, సీహెచ్ జ్ఞానారెడ్డి, చెన్నకేశవరెడ్డి, జైపాల్, చెంచమరాజు, ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు

కొయ్యలగూడెం: జగనన్నతోనే మన బంగారు భవిష్యత్తు ఆధారపడి ఉంది అని ఆయనను ముఖ్యమంత్రిగా చిరకాలం ఉండాలన్నదే ప్రజల అభిమతమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగ నన్న కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్‌లోని గణేష్ ఆలయంలో ప్రారంభ పూజలు నిర్వహించారు. మండల సచివాలయ కన్వీనర్ నూకల రాము ఆధ్వర్యంలో రెండువందల కేజీల గజమాలతో క్రేన్ సహాయంతో బాలరాజును సత్కరించారు. దళితవాడలోని అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారుల ఇంటి తలుపులపై మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లను ప్రజాప్రతినిధులతో కలిసి స్వయంగా బాలరాజు అతికించారు. ముందుగా రేపల్లెవాడ రోటరీ ఫంక్షన్ హాల్ నుంచి భారీగా కార్ల కాన్వాయ్‌తో అదే విధంగా వందకు పైగా మోటార్ సైకిళ్లతో రెండు కిలోమీటర్ల మేర పార్టీశ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. యువజన నాయకుడు గొలిశెట్టి ప్రసాద్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలరాజు మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, పచ్చ మీడియా కలిసి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు కృషి చేస్తున్నారన్నారు.వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, ఎంపీపీ గంజిమాల రామారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి గంగరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమ రాజు, టౌన్ కన్వీనర్ సంకుకొండ, సర్పంచులు పసుపులేటి రాంబాబు, గేలం త్రివిక్రమ సోమరాజు, ఏలేటి చిన్న తుక్కయ్య, కడకట్ల గడ్డియ్య, పార్టీ నాయకులు తాడిగడప రామకృష్ణ, గంటా శ్రీను, ఏలేటి భాస్కర్, చీమకుర్తి సత్యనారాయణ, చిడిపి రవి, ఘంటసాల సాయి, మందపాటి రామకృష్ణ, యడ్లపల్లి సురేష్, దూలపల్లి కాంతారావు పాల్గొన్నారు.

మన్యంలో ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

బుట్టాయగూడెం: మన్యంలోని గిరిజన పల్లెల్లో జగనన్నే మా భవిషత్ మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. వైఎస్సార్ సీపీ పార్టీ ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ద్వారా ప్రజాభిప్రాయంపై ముమ్మరంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభం కాగా ఈ నెల 20వ తేదీ వరకూ సుమారు 14 రోజులపాటు గ్రామాల్లోని ప్రతి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన మంచిని ప్రచారం చెయ్యనున్నారు. ఇంటి తలుపులు, సెల్‌ఫోన్లకు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అంటిస్తున్నారు. 5 ప్రశ్నలను ప్రజలను అడిగి సర్వే చేస్తున్నారు. 8296082960 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా జగనన్న సందేశాన్ని ప్రజలకు విని పిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మండలంలోని దుద్దుకూరులో ప్రారంభించారు. వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, మండల సచివాలయ కన్వీనర్ తెల్లం సింహాచలం, ఏఎంసీ డైరెక్టర్ పాడియం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌పాలెంలో నిర్వహించారు. అలివేరులో కారం వాసు, భీమరాజు ఆధ్వర్యం వహించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషి చెయ్యాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కోరారు.

ఏజెన్సీలో..

ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్ర మం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు గడపగడపకూ తిరిగి సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, జిల్లా నాయకులు ఆరేటి సత్యనారాయణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, నాయకులు కొవ్వాసి నారా యణ, ఎంపీటీసీలు గాలి దుర్గారావు, కొవ్వాసి వరలక్ష్మి, తెల్లం సింహాచలం, కారం వెంకటరమణ, సర్పంచ్‌లు కుంజా దుర్గమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: పరిపాలనలో నూతన ఒరవడిని తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైసీపీ పట్టణాధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం జంగారెడ్డిగూడెంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పట్టణంలో ఘనంగా ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 25వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు జగనన్న, కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి పాల్గొన్నారు. వార్డులో ప్రజలను వాళ్లకు అన్ని సంక్షేమ పథకాలు నేరుగా అకౌంట్‌లోకి వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డవలప్‌మెంట్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాల పద్మ, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వార్డ్ కౌన్సిలర్, కన్వీనర్ ముప్పాని రమణ, 2 వార్డ్ కౌన్సెలర్ పెసరగంటి గంగ, కన్వీనర్ గెద్దాడ శ్రీనివాస్, బత్తిన చిన్నా, కంచుమర్తి ప్రకాష్, షేక్ సుభాని, నాని, గెద్దాడ రాజు, బోయిన శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. స్థానిక 13వ వార్డులో వార్డు కౌన్సిలర్, 5వ సచివాలయ కన్వీనర్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు పి.పి.ఎన్.చంద్ర రావు రామచంద్రపురంలోని రామాలయం వీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, బిక్కు మహాత్మా, రాజుబోయిన శ్రీను, ఆశీర్వాదం, నాగబాబు, చింతా రాంబాబు, గృహ సారథులు శ్యామల, మనీషా, శ్రావణి, సాయి, రెహ్మాన్, కీర్తి, జగన్నాథరావు, ఉషారాణి, నాగేంద్ర వరప్రసాద్, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు. 4వ వార్డు ఇందిరానగర్ కాలనీలో సచివాలయ కన్వీనర్ పి.సరస్వతి రాజా, సొసైటీ డైరెక్టర్, వార్డు ఇంచార్జ్ చిప్పాడ వెంకన్న ఆధ్వర్యంలో, 3వ వార్డులో కౌన్సిలర్ మేకా రమాదేవి, కన్వీనర్ పెసర గంటి త్రిమూర్తులు ఆధ్వర్యంలో, గౌరీశంకరపురం, ఉప్పలమెట్ట, 7వ సచివాలయం పరిధిలో వార్డు కన్వీనర్లు మాకనబోయిన మురళి, రఘు, గృహసారథులు కొక్కిరపాటి సురేష్, ఎస్.మనోజ్, ఎండీ షేర్ వల్లీ ఆధ్వర్యంలో, 29వ వార్డులో కౌన్సిలర్, కన్వీనర్ ఏవీ రమణమూర్తి ఆధ్వర్యంలో, 28వ వార్డులో కౌన్సిలర్, కన్వీనర్ అయిన కనుమూరి లావణ్య ఆధ్వర్యంలో, 16 వార్డులో కౌన్సిలర్ కాసర తులసీరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, కన్వీనర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం మండలంలో..

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలు నిర్వహించారు. లక్కవరంలో ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లిన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, సర్పంచ్ గెల్లా వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థశారథి, ఉప సర్పంచ్ నిమ్మ రామకృష్ణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ గురునాథం, పార్టీ నాయకులు వందనపు సూర్యప్రకాషరావు పాల్గొన్నారు. పంగిడిగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, సచివాలయం కన్వీనర్ గంజి వినోద్ ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించారు. సంక్షేమ పథకాల స్టిక్కర్లను గోడలను అతికించారు.

కుక్కునూరులో..

కుక్కునూరు: మండలంలో అన్ని పంచాయతీల పరిధిలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఆయా సచివాలయ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతి ఇంటికీ తిరిగి ప్రభుత్వం నుంచి ప్రతి కుటుంబానికీ అందిన సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఐదు ప్రశ్నలకు సమాధానాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఇంటి గోడలపై అతికించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు,వినపాల ప్రభాకర్, మల్లెల చంటినాయుడు, సూర్ల రాము,జక్కం నాగేశ్వరావు, రావి మధు పాల్గొన్నారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం



లింగపాలెంలోని ధర్మాజీగూడెంలో శిలువ మోస్తున్న ఎమ్మెల్యే ఎలీజా



చింతలపూడిలో శిలువ మోస్తున్న దృశ్యం

లింగపాలెం: ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా పేర్కొన్నారు. ధర్మాజీగూడెం, లింగపాలెంలోని ఆర్‌సీయం చర్చి ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం శిలువ మార్గం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగపాలెం, ధర్మాజీగూడెం, మఠంగూడెం, కొణిజర్ల, తోచలక, యడవల్లి, కొత్తపల్లి, శింగగూడెం, భోగోలు తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు బుల్లావారిగూడెం, ధర్మాజీగూడెం ఆర్‌సీయం చర్చిల వద్ద నుంచి ఏసు శిలువ మార్గాలను చేతపట్టి ప్రదర్శనగా భోగోలు గట్టుపై ఏసుక్రీస్తు శిలువ వద్దకు చేరారు. విశ్వాశులు, మాలధారులు ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా ధర్మాజీ గూడెంలో శిలువ మార్గాన్ని నిర్వహించారు. గొర్రిపాడు నుంచి పాచ్చానగరం విచారణ వరకు విచారణ గురువులు రె.వ ఫాదర్ హెచ్చు ఏసురత్నం ఆధ్వర్యంలో శిలువ మార్గం చేశారు. ధర్మాజీగూడెం విచారణ గురువులు ఆనంద్ కుమార్, మత బోధకులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే దినోత్సవం

కామవరపుకోట: మండలంలో పలు గ్రామాల్లో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రోమన్ క్యాథలిక్ మిషన్ విచారణ గురువులు ఫాదర్ గోగు పీటర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాతూరు నుంచి చౌతన సెంటర్, దుర్గ మహల్, చెక్ పోస్ట్ సెంటర్ మీదుగా చర్చి వరకు శిలువ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రోమన్ క్యాథలిక్ మిషన్ ఏలూరు పీఠాధిపతులు పొలిమేర జయరావు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాప పరిహారార్థం ఏసుక్రీస్తు శిలువలో మరణించారని, ప్రతి ఒక్కరూ శాంతి, సమాధానం, రక్షణ, సత్యం కోసం ఏసుక్రీస్తు మార్గమును అనుసరించాలని కోరా రు. ఫాదర్‌లు గుదే బల్తాజర్, కల్లేపల్లి ఏసుబాబు, సిస్టర్స్, సంఘ పెద్దలు, కౌన్సిలర్లు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

చింతలపూడిలో క్రైస్తవుల ప్రదర్శన

చింతలపూడి: గుడ్ ఫ్రైడే సందర్భంగా చింతలపూడి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం క్రైస్తవులు ప్రదర్శనలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. పట్టణంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద నుంచి బోయగూడెం ఆర్‌సీఎం చర్చి వరకూ క్రైస్తవులు ప్రదర్శన చేశారు. ముందుగా నిర్దేశించుకున్న 14 ప్రదేశాల్లో (శిలువ మార్గం) ఆగి మోకాళ్లపై మోకరిల్లి రోడ్డుపై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రోమన్ కేథలిక్ మిషన్ రెవరెండ్ ఫాదర్ కామా మాద్యూ మహా పవిత్ర శిలువ యాత్రను ప్రారంభించారు. క్రైస్తవ భక్తులు, రోమన్ కేథలిక్ మిషన్ విశ్వాసులు మానవ పాపుల పాపాల విముక్తి కోసం శిలువ పాటలను ధ్యానిస్తూ, సువార్త గీతాలను ఆలపిస్తూ ప్రార్థనల్లో పాల్గొన్నారు. మండలంలోని అల్లిపల్లి, యర్రగుంటపల్లి, రాఘవాపురం, ఆంథోనీ నగర్, ఫాతిమాపురం గ్రామాల్లో కూడ క్రైస్తవులు ప్రార్ధనలు చేశారు.

బుట్టాయగూడెం మండలంలో..

బుట్టాయగూడెం: ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకునే పర్వదినాల్లో ఒకటైన శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే వేడుకలు) శుక్రవారం గిరిజన ప్రాంతంలోని పలు గ్రామాల్లో, చర్చిల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రార్థనా మందిరాల్లో వేడువ జామునే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శిలువ మోస్తూ వీధుల్లో భక్తి శ్రద్ధలతో ప్రదర్శనలు చేశారు. జీలుగుమిల్లి మండలంలోనూ గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: పవిత్ర శుక్రవారం (గుడ్ ఫ్రైడే) వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. జంగారెడ్డిగూడెంలోని ఆర్‌సీఎం చర్చ్ ఆధ్వర్యంలో స్థానిక అశ్వరావుపేట రోడ్డులోని ఎంపీడీవో కార్యాలయం నుంచి ఏలూరు రోడ్డులోని ఆర్‌సీఎం చర్చి వరకు బహిరంగ శిలువ మార్గం నిర్వహించారు. ఆర్.సి.యం చర్చి ఫాదర్ కళ్యాణ్ కుమార్ శిలువ మోస్తూ ర్యాలీ నిర్వహించారు.నిర్మలా కాన్వెంట్ సిస్టర్స్, సంఘ పెద్దలు, ఉపదేశులు, కన్య స్త్రీలు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలవరంలో ప్రత్యేక ప్రార్థనలు

పోలవరం రూరల్: గుడ్‌ఫ్రైడే సందర్భంగా పోలవరం మండలంలోని చర్చిల్లో విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పోలవరంలో శిలువ యాత్ర నిర్వహించారు. కె.శామ్యూల్, ఎ.డేవిడ్‌రాజు, పీజే సుధాకర్, ఎలిపే గమానియేల్, ఎలిపే పరంజ్యోతి, సునీల్ జాషువా పాల్గొన్నారు.

క్రీస్తు ద్వారానే మానవాళికి స్వస్థత

ద్వారకాతిరుమల: ఏసు క్రీస్తు పొందిన దెబ్బలు చేత మానవాళికి స్వస్థత కలుగుతున్నదని రాళ్లకుంట విచారణ గురువు ఫాదర్ కాకి చార్లెస్ అన్నారు. మండలంలోని జి.కొత్తపల్లిలోని సీఎస్‌ఐ చర్చిలో, అలాగే రాళ్లకుంట విచారణలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాళ్లకుంట విచారణలో నిర్వహించిన శిలువ మార్గంలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాకి చార్లెస్ శిలువ మహా పాదయాత్రను సాయన్నపాలెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.

నూకాలమ్మకు సువర్ణ కంఠాభరణం సమర్పణ

జంగారెడ్డిగూడెం: నూకాలమ్మవారికి సువర్ణ కంఠాభరణాన్ని దాత నడిపల్లి సత్యనారాయణ, పద్మావతి దంపతులు అందజేశారు. ప్రధాన అర్చకులు మనోజ్ శర్మ ఆలయ కల్యాణ కళావేదికవద్ద ఉత్సవమూర్తికి పంచామృతాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం, మూలవిరాట్‌కు విశేష పూజలు చేశారు. స్థానిక నడిపల్లి సత్యనారాయణ, పద్మావతి దంపతులు ఉత్సవమూర్తికి రూ. 51,116 విలువ గల సువర్ణ కంఠాభరణం సమర్పించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కనుపర్తి రామకృష్ణ, గొట్టుముక్కల వంశీకుమార్‌రాజు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో బోరు నిర్మాణం

చింతలపూడి: మండలంలోని ఫాతిమాపురం గ్రామ శివారులోని శ్మశా న వాటికలో రూ.4 లక్షల వ్యయంతో శుక్రవారం బోరు నిర్మాణం చేపట్టారు. హెటిరో డ్రగ్స్ అధినేత, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అందించిన ఆర్థిక సహాయంతో శ్మశాన వాటికలో బోరు వేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి ఆధ్వర్యంలో బోరు నిర్మాణం చేపట్టారు. ఇటీవల బండి పార్థసారథిరెడ్డి చింతలపూడిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ప్రగడవరం పంచాయతీ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేశారు. వెలగలపల్లికి రూ.4 లక్షలు, యర్రంపల్లికి రూ.5 లక్షలు ఆయా గ్రామాల అభివృద్ధికి కేటాయించారు. నారపాము రమేష్, వెంకట్రావు, జీవరత్నం, లాజరు, దావీదు పాల్గొన్నారు.

బెదిరించిన నేరంపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: చంపుతానని బెదిరించిన నేరంపై ఊరకరత్నం జగన్నాథరావు (జగన్)పై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థను నిర్వహిస్తున్న ఎస్.సత్యనారాయణ, తరగతులు ముగించుకుని వస్తున్న కుమార్తెను తీసుకువెళుతుండగా, ఎదురుగా కారులో వస్తున్న జగన్ వీరిని అడ్డగించి తనకు బెయిల్ రాకుండా చేస్తావా, నీ అంతు చూస్తానని, చంపుతానని బెదిరించాడని సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

'జగనన్నే మా భవిష్యత్తు' చరిత్రాత్మక కార్యక్రమం

ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా



జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా

జంగారెడ్డిగూడెం: రాష్ట్ర వ్యాప్తంగా ఏడు లక్షల మంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సైన్యం ఒకేసారి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించడం ఒక చరిత్ర అని చింతలపూడి ఎమ్మెల్యే వి.ఆర్.ఎలిజా అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని 14 రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని ఇళ్లకు తమ పార్టీకి చెందిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు వెళ్లి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ప్రజలకు చేసిన మంచిని చెప్పడమే కాకుండా గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను వివరిస్తామని చెప్పారు. పాలనలో మార్పులు తీసుకువచ్చి గ్రామ, వార్డు సచివాలయాలయాలను ఏర్పాటు చేసి, వలంటీర్ల వ్యవస్థను దేశంలోనే మొదటి సరిగా ప్రవేశపెట్టి ప్రజల ఇంటికే పథకాలను అందజేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు మాయమాటలు చెబుతూ తమకు అనుకూల మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలు, నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ ఛైర్‌పర్సన్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు సాయి బాల పద్మ, పట్టణ వైసీపీ అధ్యక్షుడు పీపీఎన్ చంద్రరావు, మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, జిల్లా యూత్ అధ్యక్షుడు పి.గిరిబాబు, చింతలపూడి మహిళా కన్వీనర్ సాయిల స్వాతి, మండల సచివాలయాల కన్వీనర్ గురజాల పార్థసారథి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్‌లు చిటికెల అచ్చిరాజు, లోకవరపు వెంకటేశ్వరరావు, ఉగ్గం ప్రసాద్, తాతకుంట్ల నాగవెంకట లక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు బత్తిన చిన్నా, క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ పండు జగదీష్, పంది రాజా, పెసరగంటి త్రిమూర్తులు, మేకా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

